
సిద్దిపేటలో వైశ్య సదనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు

# సిద్దిపేటకు బ్రాండ్ అంబాసిడర్లు ఆర్యవైశ్యులే

- సిద్దిపేట ఆర్యవైశ్యుల సేవలు ఎల్లలు దాటాయి
- ఈ నెల 5న 1000 పడకల దవాఖాన ప్రారంభం
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు

సిద్దిపేట, అక్టోబర్ 2 : సిద్దిపేట మెడికల్ కళాశాల ఆవరణంలో 1000 పడకల దవాఖానను ఈ నెల 5న ప్రారంభించనున్నట్లు ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. సోమవారం సిద్దిపేట పట్టణంలోని రాజీవ్ రహదారి పక్కన రెండున్నర ఎకరాల స్థలంలో రూ.7.05కోట్లతో నిర్మించిన వైశ్య సంక్షేమ సమితి కన్వెన్షన్ హాల్‌ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్‌గుప్తా, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్యవైశ్యుల ప్రతిష్టను పెంచేలా పనిచేస్తున్నదన్నారు. నిరుపేద ఆర్యవైశ్యులకు సీఎం కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, కల్యాణలక్ష్మి, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు అందించారన్నారు. సిద్దిపేటకు బ్రాండ్ అంబాసిడర్లు ఆర్యవైశ్యులే అన్నారు. ఆర్యవైశ్యులతో సిద్దిపేట వ్యాపారంగా అభివృద్ధి జరిగి, మంచి వాణిజ్య కేంద్రంగా తయారైందన్నారు. సిద్దిపేట ఆర్యవైశ్యుల సేవలు ఎల్లలు దాటాయన్నారు. అమర్‌నాథ్, బద్రీనాథ్, కేదారినాథ్‌లో అన్నదానం చేసిన ఘనత మనది అన్నారు. కోటి అందాలతో ఉన్న కోమటి చెరువు వైశ్యుల పేరుతోనే ఉందన్నారు. సిద్దిపేట వైశ్య భవనం పేద వైశ్యులకు ఉపయోగకరంగా ఉండాలన్నారు. అనంతరం కార్పొరేషన్ చైర్మన్ దామోదర్‌గుప్తా, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, నందిని శ్రీను, గట్టు శ్రీనివాస్, గంప శ్రీనివాస్, వీఎస్ఎస్ అధ్యక్షులు అనిల్ శ్రీనివాస్, తోట అశోక్, కొమురవెల్లి అంజయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్ నాయిని చంద్రం, బచ్చు సుజాతారమేశ్, జూలూరీ సుధాకర్, మురం శెట్టి రాములు, అయిత రత్నాకర్, మంకాల నవీన్, రాజేందర్, కొమురవెల్లి చందు, శ్రీనివాస్, పొశెట్టి శ్రీకాంత్, గట్టు అపర్ణ, మురంశెట్టి సంతోష్‌తోపాటు ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.


ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న ఆర్యవైశ్యులు

### సిద్దిపేట అభివృద్ధి దేశానికి ఆదర్శం

**-ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్**



సిద్దిపేట వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందడంలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. అన్ని వసతులతో అద్భుతమైన కన్వెన్షన్ హాల్‌ను మంత్రి హరీశ్‌రావు నిర్మించి ఇచ్చారన్నారు. ఆర్యవైశ్యులు శాంతిప్రియులు అన్నారు. సీఎం కేసీఆర్ చూపించిన తోవలో నడుస్తున్న నాయకుడు మంత్రి హరీశ్‌రావు అన్నారు. తాను చిన్ననాటి నుంచి వైశ్యుల వాడలోనే పుట్టి పెరిగానన్నారు.

### మంత్రి హరీశ్‌రావు కమిట్‌మెంట్ ఉన్న నాయకుడు

**-గణేశ్‌గుప్తా, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే**



మంత్రి హరీశ్‌రావు కమిట్‌మెంట్ ఉన్న నాయకుడని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా అన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మొదలైన సిద్దిపేట అభివృద్ధి మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో నేడు దేశంలో ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజల ముఖంపై సంతోషం చూసినప్పుడే మంత్రి హరీశ్‌రావుకు సంతృప్తి అన్నారు. సీఎం కేసీఆర్ వైశ్యుల కోసం హైదరాబాద్‌లో ఉప్పల్‌లో ఐదెకరాల స్థలం కేటాయించారన్నారు. నేడు సిద్దిపేటలో అద్భుతమైన ఆధునిక వసతులతో కన్వెన్షన్ హాల్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. హరీశ్‌రావుకు వచ్చే ఎన్నికల్లో లక్షా 50వేల మెజార్టీని ఇవ్వాలన్నారు.

### మంత్రి హరీశ్‌రావుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఆర్యవైశ్యులు

సిద్దిపేట, ఆర్యవైశ్యుల అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న మంత్రికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. పట్టణంలోని రాజీవ్ రహదారి పక్కన రెండున్నర ఎకరాల స్థలంలో రూ. 7.05కోట్లతో నిర్మించిన వైశ్యసంక్షేమ సమితి కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవ సమావేశంలో ఆర్యవైశ్యులు మంత్రికి తమ మద్దతు ప్రకటించి, ఏకగ్రీవ తీర్మాన పత్రం అందజేశారు.

# మనిషి తన కర్తవ్యాన్ని నిర్వర్తించాలి



చాగంటి ప్రవచనాలు వింటున్న మంత్రి హరీశ్‌రావు


నృత్య కళాకారులతో చాగంటి

**బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు**

సిద్దిపేట, అక్టోబర్ 2 : ఏ మనిషి అయినా తన కర్తవ్యాన్ని చిత్త శుద్ధితో నిర్వర్తించినట్లయితే దేనినైనా సాధించవచ్చని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. సోమవారం సిద్దిపేట డిగ్రీ కళాశాల మైదానంలో మూడోరోజూ మానవీయ విలువలపై ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా ప్రతి మనిషి తన కర్తవ్యాన్ని ఏ విధంగా నిర్వహించాలి... తన శక్తి ఏ విధంగా ఉపయోగించాలి అనే అంశాలపై వివరించారు. ప్రతి వ్యక్తిని హాస్యం తేలికగా ఉంచుతుందని, హాస్యం మంచిదన్నారు. మనిషి ఉల్లాసంగా ఉండాలంటే తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ప్రతి వ్యక్తి సత్ప్రవర్తన అలవర్చుకోవాలన్నారు. మనిషి తాను పదిమందికి చేసిన మేలు మాత్రమే చిరస్థాయిలో నిలిచిపోతుందన్నారు. ప్రతి మనిషి తనసాటి మనిషిపై దయ, ప్రేమ కలిగి ఉండాలన్నారు. సిద్దిపేట పట్టణంలోని డిగ్రీ కళాశాలలో మూడు రోజులపాటు చాగంటి తన ప్రవచనాలు చెప్పారు.

కార్యక్రమంలో పర్యావరణాన్ని కాపాడేందుకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులను సేకరించి అల్పాహారం అందించారు. మూడురోజుల పాటు 395 మంది వలంటీర్లు సేవలు అందించారు. కళాకారులు చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నది. రోజు 6వేల మంది చొప్పున మూడు రోజుల పాటు 18వేల మంది చాగంటి ప్రవచానాలు విన్నారు.


చాగంటి దంపతులను సన్మానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

- నాడు బువ్వ దొరకని తెలంగాణ.. నేడు సీఎం కేసీఆర్ పాలనలో దేశానికి బువ్వ పెట్టే స్థాయికి ఎదిగింది
- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి


కిష్టంపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

# కేసీఆర్ కృషితో అన్నపూర్ణగా తెలంగాణ

కొమురవెల్లి, అక్టోబర్ 2 : కారణజన్ముడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కిష్టంపేటలో పలు అభివృద్ధి పనులను సర్పంచ్ భీమనపల్లి కరుణాకర్, ఎంపీపీ కీర్తనాకిషన్, జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప, చేర్యాల ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరుణాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ ఎట్లా ఉండే.. నేడు ఎట్లా ఉందో ప్రజలు చూస్తున్నారని, నాడు బువ్వ దొరకని తెలంగాణ నేడు దేశానికి బువ్వ పెట్టే స్థాయికి ఎదిగిందన్నారు. మూడు మెడికల్ కళాశాలలు ఉన్న తెలంగాణలో నేడు 33 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. తెలంగాణలో అభివృద్ధి సంక్షేమం రెండు కండ్లుగా ఉన్నాయన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరుగలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి నిరూపిస్తే తాను రాజకీయాలకు స్వస్తి పలికి బుడ్డగోసి పెట్టుకొని, గొంగలి వేసుకొని తిరుగుతానని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. తెలంగాణకు వచ్చిన ప్రధాని మోదీ ఏం ఇచ్చారని, ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురాగలరా అని ప్రశ్నించారు. రూ.94వేల కోట్లను కేంద్రం ఇవ్వక పోగా, తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బంద్ చేయాలని సూచిస్తున్నారని ఎద్దేవా చేశారు. గిన్నీ రోజులు ముఖం చూపించిన ప్రతిపక్ష నాయకులు గ్రామాల్లోకి వచ్చి ప్రభుత్వం ఏం చేసిందని అడుగుతారని, ప్రజలు వారి కుట్రలను తిప్పికొట్టి మూడోసారి బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించుకోవాలని సూచించారు. అంతకుముం దు పల్లె ప్రకృతివనం, వైకుంఠధామాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వాటిని చూసి ఫిదా అయ్యారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కలెక్టర్‌కు కిష్టంపేటలో పల్లె పకృతివనం, వైకుంఠధామాలు అద్భుతంగా ఉన్నాయని, వాటిని పరిశీలించి అవార్డు ఇవ్వాలని మెసేజ్ చేశారు. కిష్టంపేటలో అభివృద్ధి పనులు బాగున్నాయని సర్పంచ్ కరుణాకర్‌ను అభినందించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన మహానుభావుల విగ్రహాలను ప్రారంభించడంతోపాటు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గీస భిక్షపతి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సద్ది కృష్ణారెడ్డి, చేర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, బీఆర్ఎస్‌వై నాలుగు మండలాల ఇన్‌చార్జి శివగారి అంజయ్య, రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొడిసెల రాజు, ఉపసర్పంచ్ మాదిపల్లి ఐలయ్య, బీఆర్ఎస్ బీసీసెల్ మండల అధ్యక్షుడు ఆకుల నర్సింహులు, మల్లన్న ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్లు బొంగు నాగిరెడ్డి, వజ్రోజు శంకరచారి, వార్డు సభ్యులు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380
★ Wanted Civil Engineer (Narayankhed Project) Mechanical Engineer (Sadsivpet, Factory) Mobile: 9346349908. Mail: expeeengineeringhr@gmail.com
NT-318387